
అత్తగారివల్ల బాధలు పడుతున్న కోడళ్ళ కోసం సరికొత్త చిట్కా!




"ఏమిటే ఈ కాఫీ? తాగడానికేనా! ఇంత పల్చగా వేణ్ణీళ్ళల్లా వుందేమిటి?"

విసురుగా గ్లాసు క్రింద పెట్టేరు అత్తగారు. ఆ విసురుకి సగం కాఫీ క్రింద ఒలికి పోయింది.

కంగారు కంగారుగా గ్లాసు తీసేసి, క్రిందపడిన కాఫీ గుడ్డపెట్టి తుడిచేశాను. లేకపోతే ఈగలు ముసురుతాయి.

నాకు కాఫీ పెట్టడం సరిగ్గా రాదు. మా అత్తగారు కాఫీ పెట్టడంలో ఎక్స్‌పర్ట్ అని మా వారంటూ వుంటారు. ఏమో! నాకు మాత్రం నచ్చదా కాఫీ.

అత్తగారు ఈ మధ్య ప్రతి విషయానికీ నన్ను ఎత్తిపొడుసూ హేళనగా మాట్లాడుతున్నారు. నేను చేసిన ప్రతి పనికీ ఏదో ఒక వంకపెట్టి నన్ను తూలనాడుతున్నారు. ఆవిడ ఆరోగ్యంకూడా అంతంతమాత్రంగా వుంది. అందుకే కాబోలు నన్నుచూస్తే మరీ చిరాకెత్తిపోతున్నారు. పెళ్ళయిన కొత్తరోజుల్లో ఈ విధంగా లేరు. ఈ మధ్య రెండు మూడు నెలలబట్టే ఇలా తయారయ్యారు.

మా కార్యంనాడే ఆయన నాకు వార్నింగ్ ఇచ్చేరు.

"మా అమ్మ ఈ ఇంటికి పెద్ద. నన్ను పెంచి పెద్దచేసి ఇంతవాణ్ని చేసింది. అయితే కొంచెం కోపిష్ఠి మనిషి. తొందరపడి నోరు జారుతుంది. అంతే. మనసులో ఏ కల్మషం వుండదు. అందుకని ఆవిడ ఏంవైనా అన్నా నువ్వు ఎదురు చెప్పకూడదు. అలా చెప్పిన నాడు నీకు ఈ ఇంట్లో స్థానం లేదు"-అని.

అయితే మా పెళ్ళయిన కొత్తల్లో మా అత్తగారు ఆయన వార్నింగు ఇచ్చిన విధంగా ఏమీ ప్రవర్తించలేదు. ఆయన ఊరికినే నాతో అలాగన్నారు అనుకున్నాను. కానీ ఈ మధ్య రెండు మూడు నెలలబట్టి అత్తగారి ప్రవర్తన చూస్తూ వుంటే ఆయన ఎందుకలా అన్నారో అర్థమవసాగింది. ఒక వేళ అనారోగ్యం వలన అత్తగారు అలా చిరాకుపడుతున్నారేమో! అనుకుందామంటే, ఆరోగ్యంగా వున్నప్పుడు కూడా ఆవిడ ధోరణి అలాగే వుంది. అయితే నేను మాత్రం ఇంతవరకు ఆవిడని ఎదిరించి ఒక్కమాట కూడా అనలేదు. అందుకు కారణం మా ఆయన నాకు వార్నింగ్ ఇచ్చారనే భయం కాదు—ఆయన మీదున్న గౌరవం.

కాఫీ తాగలేదు కదా! అని హార్లిక్సు కలిపి యిచ్చాను.

నోట్లో పెట్టుకుని ఒక గుక్క తాగి.

"అబ్బా! ఇదేంవిటే? ఇంత చిక్కగా మడ్డిలా వుంది. ఛీ.... ఛీ....ఇలా గయితే సీసా యెన్నాళ్ళొస్తుంది. నువ్వు సంసారం చేసి, వాడిని సన్యాసుల్లో కలిపేలాగున్నావు!" అన్నారు చీదరించుకుంటున్నటు మొహం పెట్టి.

మనసుకు ముల్లు గుచ్చుకున్నట్లయింది.


అయినా నేనేమీ అనలేదు.

ఆవిడ తాగేసిన గ్లాసు తీసుకుని మౌనంగా వంటింట్లోకి నడిచాను.

'ఏమన్నా మాట్లాడదు ముంగిలాగ. పుట్టింటివాళ్ళు డబ్బున్నవాళ్ళన్న గర్వం.' సణుక్కుంటున్నారు.

ఇలాంటి సణుగుళ్ళకి, విసుగులకి అలవాటుపడడం ప్రాక్టీసు అవుతోంది.

పైన చెప్పిన రెండు సంఘటనలూ నా పట్ల మా అత్తగారి ప్రవర్తనకు మచ్చుతునకలు. ఆవిడ ఆగడాలు ఇలాంటివెన్నో!




* * *

మా పెళ్ళయి ఆర్నెల్లయింది.

ఆయన చాలా మంచివారు.

ఆయన మంచితనం చూసే పెద్దగా చదువుకోకపోయినా నన్నిచ్చి చేశారు మా నాన్నగారు.

చదువుకోనంత మాత్రాన ఆయనకొచ్చిన లోటేమీ లేదు. ఉన్న వూళ్ళో ఇల్లు వుంది. అంతకు మించి కావలసిన దేముంది? ఆర్థికమయిన బాధలు మాకు లేవు.

అన్నింటినీ మించి ఆయనలో సంస్కారం వుంది.

ఆడది—తల్లయినా, పెళ్ళామయినా సమానంగా గౌరవిస్తారు.

ఎవరి కివ్వవలసిన స్థానాన్ని వారి కిస్తారు.

తల్లిని గురించి చెడు పెళ్ళాన్ని చెప్పనివ్వరు.

పెళ్ళాన్ని గురించి తల్లి చెడు చెప్పినా పట్టించుకోరు.

పెళ్ళాన్ని "ఒసేవ్", "ఏమేవ్"-అనే వాళ్ళంటే ఆయనకి ఒళ్ళుమంట.

అలాంటి వాళ్ళని అసహ్యించుకుంటారు.

ఈ ఆర్నెల్లలో నూ యెన్నడూ ఆయన నన్ను పేరుపెట్టేగాని "ఒసేవ్" "ఏమేవ్" అని పిలవడం వినలేదు. నా పరోక్షంలో కూడా "ఆవిడ", "లలిత" అని అంటారే గాని యెన్నడూ "అదీ" "ఇదీ" అనడం వినలేదు.

తల్లంటే మంచి గౌరవం వుంది. ఆవిడ చెప్పినవన్నీ శ్రద్ధగా వింటారు. అందులో కొన్నే చేస్తారు. అలాగని ఆవిడ్ని నొప్పించరు. మిగిలినవి తనెందుకు చెయ్యలేకపోయిందీ వివరంగా చెప్పి సంజాయిషీ యిచ్చుకుంటారు.

నన్ను చాలా ప్రేమగా చూసుకుంటారు. ఆప్యాయంగా మాట్లాడతారు. నే కోరినవి తక్షణమే సమకూరుస్తారు.

"ఎందుకండి నేనంటే మీకింత అభిమానం!" అని నేనంటే ఆయన చెప్పే సమాధానం —

"ఆడపిల్ల కన్న తల్లిదండ్రుల్ని, వున్న ఇంటిని, స్నేహితుల్ని, తనకు బాగా పరిచయమయిన వాతావరణాన్ని, అంతటినీ వదలి ఆఫ్టరాల్ మెళ్ళో మూడు ముళ్ళు వేసినందుకుగాను ఒక అపరిచిత వ్యక్తితో వచ్చేస్తుంది. అత్తవారింట్లో అంతా కొత్త. ఇల్లు కొత్త. మనుషులు కొత్త. అత్తవారింట్లో ఆడపిల్లకి పుట్టిల్లు జ్ఞాపకం రాకూ

డదు. ఇక్కడకూడా అంతా తనవాళ్ళే నన్న భావన కలగచెయ్యాలి. అప్పుడే ఆవిడ సంతోషంగా వుండగలుగుతుంది. ఆ ఇంట్లో కలతలు లేకుండా వుంటాయి."

ఈయన నా భర్తగా లభించడం నా అదృష్టం అనిపిస్తుంటుంది నాకు.

ఆడవాళ్ళ విషయంలో ఆయన కున్న సంస్కారం, కొన్ని కొన్ని సంగర్భాలలో ఆయన ఔదార్యం, నాకు ఆయన మీదున్న గౌరవాన్ని రెట్టింపు చేశాయి.

అందుకే మా అతగారు ఎన్నన్నా నేను ఎదురు చెప్పడం లేదు.

అలాగని మనసులో దాచుకోలేకపోతున్నాను.

ఇలాంటివి పుట్టింటివారితో చెప్పుకోవలసినవి కావు.

అత్తింటో నాకున్న అప్తుడు నా భర్తే. నాకొక మరిది వున్నాడు. బి. యస్‌సి. చదువుతున్నాడు. అతనమిటో, అతని చదువేమిటో! యింటిసంగతులే పట్టవు. అసలతను యెప్పుడూ యింట్లోనే వుండడు.

తన తల్లి గురించి చెడ్డగా చెబితే ఆయనెక్కడ బాధపడతారోనని ఆయనకి చెప్పడానికి సంకోచిస్తున్నాను.

మొత్తంమీద ఎటూ చెప్పుకోలేక నున్నం ఉడికినట్లు ఉడికిపోతున్నాను.

*

"మా అమ్మ నిన్ను చాలా బాధపెడుతోందికదూ!" ఆయన నావేపు చూస్తూ అడిగేరు.

నేనాశ్చర్యపోయాను. ఈయన కెలా తెలిసిందా! అని.

మా అతగారు ఆయన ఇంటో వున్నపుడు నాతో చాలా బాగా మాట్లాడతారు.

"నాకెలా తెలిసిందా అని ఆశ్చర్యపోతున్నావా?"

మళ్ళీ ఆశ్చర్యపోవడం నావంతయింది.

"చూడు లలితా!"

ఆయన చిరునవ్వుతో అన్నారు. నేను ఆశ్చర్యంలోంచి బైటికి వచ్చాను.

"నిన్ను మీ అమ్మ, నాన్న చాలా గారాబంగా పెంచారు. నువ్వాడింది ఆట. పాడింది పాట. నిన్నెన్నడూ పల్లెత్తుమాట అన్నవాళ్ళెవరూ లేరు. కష్టం అంటే ఏమిటో నీ మనసుకి తెలీదు. అందుకే అమ్మ విసుక్కుంటూ వుంటే నువ్వు తట్టుకోలేకపోతున్నావు. నిజమే, అది నీ తప్పుగాదు. కాని ఇలాంటివి మన మధ్య తరగతి కుటుంబాలలో సర్వసాధారణం."

చెబుతున్నది ఆపి రియాక్షన్ కోసం నా కళ్ళల్లోకి చూశారు.

నేడే దయచేయండి!
మీ గృహాలంకరణకు—
కావలసిన ఫర్నిషింగ్స్...డోర్ కర్టెన్స్
బెడ్ షీట్స్...టవల్స్...డీలక్స్ సీట్ కవర్స్!
ఆకర్షణీయమైన రంగులలో...వివిధ రకముల
ఫ్యాషన్స్...స్టయిల్స్‌లో
ఏకైక షోరూమ్!
PHONE: 73708
deccors డెకార్స్
బీసెంట్ రోడ్, V. H. R. కాంప్లెక్స్,
విజయవాడ-2.

తెల్ల మచ్చల వైద్యం
వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి

తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. ఇది అంత ప్రశంసలు పొందడానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారిపోవడం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.
ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)

కావలెను
Inter, S.S.C. ఫెయిలయిన విద్యార్థులకు చక్కని అవకాశము
Registered by Govt. of A P
1980జూన్‌లో Inter S.S.C ఫెయిలయిన విద్యార్థిని విద్యార్థులకు అగ్రికల్చర్ కోర్సులో 2 నెలలు శిక్షణ ఇచ్చి ఈ క్రింది ఉద్యోగములలో నియమించబడుదురు స్త్రీలకు ప్రత్యేక హాస్టల్ కలదు. శిక్షణాకాలములో Inter S.S.C ఫెయిలయిన సబ్జక్టులలో ఉచితముగా ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును
ఉచితం: భోజనం, పుస్తకములు, హాస్టలు, గ్రామరు, టైపు, షార్టుహాండ్, స్త్రీలకు ఎంబ్రాయిడరీ, కుట్టుపనులు, అల్లికలు, టైలరింగ్ నేర్పబడును. ఇవికాక శిక్షణలో చేరు ప్రతి ఒక్కరికి రు. 100/- స్టయిఫండు ఇవ్వబడును. విద్యార్హత:-7th Class Passed to S.S.C Inter, Degree Passed or Failed అయిన ఏవిద్యార్థిని విద్యార్థులైనను ఈశిక్షణకు అర్హులు Postal ద్వారాకూడా శిక్షణకలదు
ఉద్యోగములు: (1) Field Man (2) Field Asst (3) Sub Asst (4) Tech Asst (5) Garden Supervisor (6) Sugarcane Inspector. మొత్తం ఖాళీలు: 180, శిక్షణాకాలం: 2 నెలలు. వయస్సు: 15 నుండి 35 వరకు జీతం స్కేలు: రూ. 350 నుండి 650 వరకు
పై ప్రభుత్వ ఉద్యోగములు చేయుటకై శిక్షణపొందు విద్యార్థిని విద్యార్థులు అన్ని వివరములకు ఈ క్రింది అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా రు. 4/- M O ద్వారా పంపి అప్లికేషన్ & ప్రాస్పెక్టసును పొందవచ్చును.
Principal Sri Vekatewara Technical Agricultural Training College P.B No-30 Chilakaluripet-522 616, Guntur Dt.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు.
★ఫులీవాయిల్, అబ్ వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, ...
★స్కూలు యూనిఫారంలు... వగైరాలకు
విజయ షోరూమ్
గవర్నరుపేట ... విజయవాడ-2.

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన మొదట మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె మండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.
Address
Samaj Kalyan (R.L. 78)
(P. O) Katri sarai (Gaya)

నిజమే!

నా తల్లిదండ్రులు నన్నంత గారాబం చెయ్యకుండా పెంచవలసింది!

నేను మాట్లాడకపోయేసరికి ఆయన నా చిబుకం పట్టుకుని పైకెత్తేరు.

నా కళ్ళల్లో నీళ్ళు.

ఆయన జాలిగా చూశారు.

"ఛ....ఛ....ఏమిటిది లలితా? చిన్నపిల్లలాగ. ఊరుకో. చదువుకున్న దానివి. నువ్వుకూడా యిలా ఏడిస్తే ఎలా?"

ఆయన యెన్నోసార్లు నాతో అన్నారు. తనకు యేడ్చేవాళ్ళనిచూస్తే అసహ్యమని.

చప్పున కళ్ళు తుడిచేసుకున్నాను.

ఆయన నన్ను గుండెలమీదికి లాక్కున్నారు. నా ముఖాన్ని తన ముఖానికి యెదురుగా త్రిప్పుకున్నారు. నా కళ్ళల్లోకి చూస్తూ చెప్పడం ప్రారంభించారు!

"లలితా! ఇందులో నీ తప్పేమీలేదు. మా అమ్మ తప్పు ప్రత్యక్షంగా కనిపిస్తున్నా నిజానికి అది ఆవిడ తప్పుకూడా కాదు."

నాకు తెలియనిదేదో ఆయన నాకు చెప్పబోతున్నారు. కుతూహలంతో వినసాగాను.

"అమ్మకి తన ఇరవైమూడో ఏట నాన్నగారుపోయారు. అప్పటికి నాకు ఎనిమిదేళ్ళు, తమ్ముడికి రెండేళ్లు. మా ఇద్దరినీ రెండు కళ్ళలా చూసుకుంటూ పెంచింది. ముఖ్యంగా నేనంటే ఆవిడకి వల్లమాలిన ప్రేమ. బహుశ పెద్ద కొడుకునని కాబోలు! తన ఆశలన్నీ నా చుట్టూ అల్లుకుంది. నేను కూడా జ్ఞానం వచ్చిందగ్గర నుంచి ఆవిడ నెప్పుడూ బాధపెటలేదు. లోకం కోసం నాకు పెళ్ళిచేసింది. నిజానికి నాకు పెళ్ళి చెయ్యడం ఆవిడకిష్టం లేదు."

"ఎందుచేత?"

ఆయన చెబుతున్న విషయాలు చాలా ఆశ్చర్యకరంగా వున్నాయి.

నా ప్రశ్నకి ఆయన నవ్వారు.

"తన కొడుకు జీవితంలో మరో ఆడది చోటు చేసుకోకూడదు. అతనికి తనమీద ప్రేమ తగ్గిపోవచ్చు. ఆ వచ్చే అమ్మాయి మంచిది కాకపోతే తామిద్దరి మధ్య విభేదాలు రావొచ్చు."

"అందుకని!"

"అందుకని నాకు పెళ్ళి చేయకూడదనుకుంది. కాని లోకానికి ఝడిసి చేసింది."

"అవి ఆవిడ మీతో చెప్పారా?"

"ఇలాంటి వెవరైనా చెబుతారా?"

"అలాగయితే మరి పెళ్ళయిన నాటి నుంచి గాక ఈ మధ్య రెండు మూడు నెలల బట్టే ఆవిడ ఎందుకలా ప్రవర్తిస్తున్నారు?"

నా కొచ్చిన అనుమానానికి ఆయన మళ్ళీ నవ్వారు.

"చూడు! ఆవిడ స్వతహాగా దుర్మార్గురాలు కాదు. ఆవిడా ఆడదే! కాని తన కొడుక్కి, తనకి నీ మూలంగా విభేదాలు వస్తాయేమోనని భయపడి ముందు జాగ్రత్తగా ఆవిడ నీ మీద అత్తరికం చెలాయిస్తోంది."

"అయితే యిప్పుడేం చెయ్యాలంటారు?"

నా కొచ్చిన అనుమానం పూర్తిగా తీరకపోయినా అడిగాను.

"చెబుతాను. ఇకనుండి ఈ యింట్లో ఆవిడముందు మనం అన్యోన్యంగా వుండొద్దు. నేను నీతో సాధ్యమయినంత కఠినంగా ప్రవర్తిస్తూ వుంటాను. ప్రతి చిన్న విషయానికి ఏదో ఒకటి అంటూ వుంటాను. అమ్మ అనే మాటలు నేనే అనేస్తూ వుంటాను. నువ్వేమీ అనుకోకు. ఇదొక చిన్న నాటకం-కొంత కాలమే."

"అందుకు ఫలితం?"

"ఫలితమా! నేను నిన్ను మాటిమాటికీ తిడుతూ, విసుక్కుంటూ వుంటే ఆవిడకి ఒక ధైర్యం వసుంది. తన కొడుకు తనవాడేనని, తన చెయ్యి దాటిపోలేదని. ఆటోమేటిక్‌గా నీ మీద జాలి యేర్పడుతుంది. అది క్రమంగా నీమీద అభిమానంగా మారుతుంది. అంతవరకు ఈ నాటకం తప్పదు."

నాకు సగం అర్థమయింది. సగం అర్థం కాలేదు ఆయన ప్లాన్.

అయినా మౌనంగా ఆయన అన్నదానికి తల వూపాను.

మరునాటి ఉదయంనుండే ఆయన ప్రవర్తన మారిపోయింది.

* * *

ఆ మరునాడు....

వీధి గదిలో అత్తగారు. ఆయనా కూర్చొని మాట్లాడుకుంటున్నారు.

కాఫీ పట్టుకువెళ్ళిచ్చాను ఇద్దరికీ.

నోట్లో పెట్టుకొని సిప్ చేశారు. అంతే. నా వెనకాలే వచ్చి గ్లాస్ గోడకి కొట్టుకుంది.

"ఛీ.... ఛీ.... ఏమిటీ కాఫీ? కడుగు నీళ్ళలా! అమ్మా! రేపట్నుండి కాఫీ నువ్వు పెట్టు."

ఇంట్లో ఆయన ఈ విధంగా ప్రవర్తించడం నాకు తెలిసినంతవరకు ఇదే మొదటిసారి.

అత్తగారు విస్తుపోయారు.

"అదేమిట్రా కాఫీ బాగుంటేను. నీకెందుకు నచ్చలేదో!" అంటూ గ్లాసు తీపి. గదంతా శుభ్రం చేశారు.

మధ్యాహ్నం భోజనాల దగ్గరకూడా చిర్రు బుర్రులాడుతూనే వున్నారు.

అత్తగారికి ఆయన ధోరణి ఏమీ అర్థం కాలేదు.

"ఏమేః మీ యిద్దరూ దెబ్బలాడుకున్నారా యేమిటి?" అనుమానంగా అడిగారు.

లేదన్నట్లుగా బుర్ర వూపాను నేను.

ఆ రోజు అత్తగారి దగ్గర నుంచి నాకు విసుగులు, సణుగులు లేవు.

ఆయన అదే ధోరణి కంటిన్యూ చేస్తున్నారు.

నేను సాధ్యమయినంత మౌనంగా వుంటాను.

రాత్రిళ్ళు ఆయన తన ప్రవర్తనకి క్షమార్పణ చెప్పుకుంటున్నారు. నేను వద్దన్నా వినడం లేదు.

ఈ మధ్య అత్తగారికి ఆరోగ్యం సరిగ్గా వుండడం లేదు కదా! అని రాత్రిళ్ళ వంట నేనే చేస్తున్నాను.

ఆ రోజు రాత్రి ఆయన లేటుగా వచ్చారు.

మా అత్తగారి ముందు మేము మసలు మాట్లాడుకోవడమే లేదు.

"భోజనానికి లేవండి."

గోడకి చెప్పినట్లు చెప్పాను.

కాళ్లు కడుక్కొని వచ్చి ఆయన భోజనానికి కూర్చున్నారు.

అప్పటికి మా మరిది ఇంకా ఇంటికి రాలేదు.

రెండు ముద్దలు నోట్లో పెట్టుకుని విసురుగా కంచం తోసేసి లేచిపోయారు.

"అదేవిట్రా!"

అత్తగారికి ఆయన ప్రవర్తన ఏమీ అర్థంగావడంలేదు.

"ఛి....ఛి.... ఏంవిటమ్మా ఈ వంట? ఒక దాంట్లో ఉప్పులేదు, ఇంకో దాంట్లో ఉప్పెక్కువయింది. అన్నం సరిగ్గా వుడకనేలేదు. ఇలాంటి తిండి తింటే అనారోగ్యం కూడాను. అయినా ఆవిడ నెందుకు వండనిచ్చేవు? మనం తినాలని ఆవిడ వండలేదు. ఎవడికోసం తింటారులే అని వండింది. అంతా నిర్లక్ష్యం, అహంభావం, వాళ్ళ నాన్నకి లక్షలున్నాయన్న గర్వం."

ఆయన విసురుగా బైటికి వెళ్ళిపోయారు.

కళ్ళ నీళ్ళు ఆపుకుందామన్నా ఆపుకోలేకపోయాను నేను.

నన్నన్నందుకు గాదు. నేను బాధపడుతున్నది. ఎంత నాటకమయినా భోజనం మానేసి ఆయన వెళ్ళిపోవడం నాకు దుఃఖాన్ని కలిగించింది.

"ఏడవకే పిచ్చిదానా! నీ వంటలో ఏఁవీ లోపంలేదు. నేను తిన్నానుగా. వాడికే మనసు బాగుండలేదు కామోసు! నేను కనుక్కుంటానులే. లే..లేచి భోజనం చెయ్యి."

అత్తగారి అనునయ వాక్యాలు నాకు తియ్యగా వినపడ్డాయి.

ఆయన ప్లాన్ సక్సెస్ అవుతోందన్న మాట.

ఆ పూట నేను భోజనం చెయ్యలేదు. ఎంత నాటకమే అయినా ఆయన భోంచెయ్యనప్పుడు నేనెలా తినగలను?

అత్తగారి ప్రవర్తన నాపట్ల క్రమంగా మారసాగింది.

నేనేం చేసినా అమృతంలా వుందని తింటున్నారు. మునుపటిలాగ విసుగులు, సణుగులు లేవు, సాధింపు అసలే లేవు.

పక్కింటి వర్ధనమ్మగారు అత్తగారితో నా గురించి ఏదో చెప్పబోయింది అలవాటు ప్రకారం.

అత్తగారు విన్పించుకోలేదు.

"మా లలిత అమాయకురాలు—దానికేం తెలీదు. ఊళ్ళోవాళ్ళూ దాన్నే అని, దాని మొగుడూ దాన్నే అంటూ వుంటే పాపం, చిన్నపిల్ల బెంగిలిపోతోంది."

ప్రక్క గదిలోంచి అత్తగారి మాటలు వింటున్న నాకు గాలిలో తేలిపోతున్నట్లనిపించింది.

నాకు ఏడో నెల వచ్చిందని తీసుకెళ్ళడానికి మా వాళ్లు వచ్చారు.

పంపించడానికి అత్తగారు చాలా ఇబ్బందిపడ్డారు.

నేను రిక్షా ఎక్కి స్టేషనుకి వెళ్తూవుంటే అత్తగారి కళ్ళల్లో కన్పించిన తడి ఒక ప్రక్క నాకు సంతోషాన్నీ మరొక ప్రక్క దిగులునీ కలుగజేసింది.

అదే విషయాన్ని స్టేషనులో ఆయనతో చెప్పాను.

ఆయన ఆనందంగా నవ్వారు.

"లలితా! ఇవాల్టితో మన నాటకం సరి" అన్నారు నవ్వుతూనే.




గాథావళి:

# చివరికి మిగిలింది

"సారా బెర్‌హార్ట్" అనేది రోసిన్ బెర్‌నార్డ్ అనబడే ప్రఖ్యాత ఫ్రెంచి నటి నాటక రంగం పేరు. ఆమె నటించిన పాత్రలన్నిట్లోనూ జీవకళ నిండి వుండేది. 1912లో రెండు మూకీ చిత్రాల్లో నటించిన సారా 1915లో ఒక కాలు (ప్రమాదంలో) పోగొట్టుకొని అవిటిదై కూడా నటిస్తూండేది. "కింగ్ లియర్, రై బాస్, ఫేడర్, హెర్నాని" అనే నాటకాలో ఆమె నటన ఆమెకు "డివైన్ సారా" అన్న పేరును తెచ్చింది.

వయసు మీరినతర్వాత ఆమె ప్యారిస్‌లోని రోడ్ ప్రక్కనే ఉన్న పెద్ద బంగళా చివరి అంతస్థులో నివసిసుండేది. ఓ సాయంత్రం ఆమె అభిమాని ఒకడు చూడవచ్చి తలుపు తట్టాడు. ఎన్నో మెట్లు ఎక్కి రావడంవల్ల అతడు ఊపిరి ఎగశీల్చుకోడం స్పష్టంగా కనపడుతోంది.

సారాను చూడగానే అతడాయాసంతో "మేడమ్- మీరు చివరి అంతస్తులో ఎందుకున్నారు?" అనడిగాడు.

"డియర్ ఫ్రెండ్- ఈ ముసలి వయస్సులో నా అభిమానుల హృదయ వేగాన్ని ఎక్కువ చేసేందుకు ఇక నా వద్ద మిగిలింది అదొక అస్త్రమే కదా?" అని నవ్వుతూ జవాబిచ్చింది సారా.

ఎన్. నరసింహమూర్తి (రేణుశ్రీ)